RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

## డాక్టర్స్ డే సందర్భంగా పవన్ శుభాకాంక్షలు

రాజమండ్రి,జూలై1:పవిత్రమైన వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరికీ డాక్టర్స్ డే సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. రాజమండ్రిలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రాణాంతక కరోనా మహమ్మారి మానవాళిపై విరుచుకుపడ్డప్పుడు డాక్టర్లు చేసిన సేవలు విస్మరించలేనివని అన్నారు. మన దేశంలో దాదాపు 1600 మంది వైద్యులు కరోనా బారినపడి ప్రాణాలు కోల్పోయిన విషయాన్ని అందరం గుర్తుంచుకోవాలన్నారు. డాక్టర్లు తమ దగ్గరకు వచ్చిన రోగులపట్ల ప్రత్యేక శ్రద్ధను, సంరక్షణను చూపించాలని, అదే విధంగా రోగులు సైతం వైద్యులపట్ల బలమైన విశ్వాసాన్ని కలిగి ఉండాలని సూచించారు. అటు వైద్యులు, ఇటు రోగులు పరస్పరం గౌరవపూర్వకమైన భావనను పెంపొందించుకోవాలన్నారు. దురదృష్టవశాత్తూ ఇటీవలి కాలంలో వైద్యులపైనా, ఆసుపత్రులపైనా దాడులు చోటు చేసుకొంటున్నాయని, ఇటువంటి అవాంఛనీయమైన ఘటనల నుంచి రక్షణ అవసరమని వైద్య నిపుణులు కోరుతున్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

కర్నూలు సంపుటి : 04 సంచిక : 62 మంగళవారం 02-07-2024 పేజీలు :04 వెల:రూ.2.00

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే లక్ష్యం



కొత్త ప్రభుత్వంలో పెన్షన్లతో కార్యక్రమాలకు శ్రీకారం

ఎన్టీఆర్ స్ఫూర్తితోనే పనిచేస్తున్నాం

పెనుమాకలో పెన్షన్ల పంపిణీ చేపట్టిన సిఎం చంద్రబాబు



అమరావతి,.జూలై1 : ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమని ఎపి సిఎం చంద్రబాబు అన్నారు. వారి జీవన ప్రమాణాల పెంపునకు మొదటి అడుగుపడిందని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో పింఛన్ల పంపిణీని ప్రారంభించారు. సోమవారం ఉదయమే ఆన నేరుగా పెన్షన్ల పంపిణీని ప్రారంభించారు. అనంతరం మసీదు సెంటర్‌లో నిర్వహించిన ప్రజావేదిక కార్యక్రమంలో గ్రామస్థులు, లబ్దిదారులతో ఆయన మాట్లాడారు. కొత్త ప్రభుత్వంలో మొదటగా పింఛన్ల పంపిణీకి శ్రీకారం చుట్టామని తెలిపారు. అందరి ఆశీస్సులతో నాలుగోసారి సిఎంగా ప్రమాణం చేశానన్నారు. ప్రజల జీవితాల్లో వెలుగులు నింపడమే నిజమైన సంక్షేమమన్నారు. వారి జీవన ప్రమాణాల పెంపులో మొదటి అడుగు పడిందన్నారు. సమాజమే దేవాలయం అని ప్రజలే దేవుళ్లు అని ఎన్టీఆర్ చెప్పారనీ, ఆయన స్ఫూర్తితో తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పేదలపై శ్రద్ధ పెడతామన్నారు. అనునిత్యం వినూత్నంగా ఆలోచిస్తామన్నారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం చూడాలన్నదే తన ఆలోచన అన్నారు. దివ్యాంగులకు పింఛను రూ.6వేలు చేశామని, వారికి చేయూతనివ్వడం సమాజం బాధ్యత. నిత్యావసర వస్తువుల ధరలకు కళ్లెం వేయాల్సి ఉందని చంద్రబాబు తెలిపారు. గత పాలకులు, అధికారులు సచివాలయ సిబ్బందితో పింఛన్ల పింపిణీ తమ వల్ల కాదన్నారు. పంపిణీ చేతకాకపోతే ఇంటికి వెళ్లాలని వారికి ఆనాడే చెప్పానన్నారు. నేడు 1.25 లక్షల మంది సచివాలయ సిబ్బందితో పంపిణీ జరుగుతోందన్నారు. దీనికి వాలంటీర్ల సహాయం కూడా తీసుకోవాలని చెప్పామన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకే రోజు ఐదు సంతకాలు పెట్టానన్నారు. మొదటిది మెగా డీఎస్సీ.. వీలైనంత త్వరగా టీచర్ల నియామకం చేపట్టే బాధ్యత తీసుకుంటానన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుపై రెండో సంతకం చేశానన్నారు. అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై మూడోది పెట్టానన్నారు. రూ.5 కే భోజనం చేయొచ్చునన్నారు. త్వరలోనే 183 క్యాంటీన్లను ప్రారంభిస్తామన్నారు. యువతకు ఉద్యోగాల కల్పన కోసం నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. ప్రభుత్వానికి శక్తి వస్తే ప్రజలకు మరింత తిరిగి ఇచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. తమది ప్రజా ప్రభుత్వం.. నిరంతరం వారికోసం పనిచేస్తాం అని అన్నారు. ప్రజలు నిండు మనసుతో ఆశీర్వదించి ప్రభుత్వానికి సహకరించాలని చంద్రబాబు కోరారు. తవ్వుతున్న కొద్దీ గత ప్రభుత్వ తప్పులు, అప్పులే కనబడుతున్నాయి. గతంలో ప్రజల బతుకులను రివర్స్ చేశారు.. కోలుకుని మళ్లీ ముందుకు వెళ్లాలి. అందరం సమష్టిగా కలిసి పనిచేద్దాం. సంపద సృష్టించి ఆదాయం పెంచుతాం.. పెంచిన దాన్ని పంచుతాం. మీ అందరి అభిమానం చూరగొని లోకేశ్ ఇక్కడి నుంచి పోటీ చేశారు. మంగళగిరిలో 90 వేలకు పైగా మెజారిటీతో ఆయన్ను గెలిపించారు. వైసిపి నేతలు ఐదేళ్ల పాటు ప్రజలను అణగదొక్కారు. పెట్టుబడులు పెట్టేందుకు భయపడే పరిస్థితి కల్పించారని చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో పెన్షన్ల కోసం ఇప్పటివరకూ రూ. 1,939 కోట్లు ఖర్చు చేసేవారని.. ఇప్పుడు అదనంగా మరో రూ.819 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. పెనుమాక గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ వేదికపై సీఎం చంద్రబాబు కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు. ఎస్టీ వాడల్లో పర్యటించానని బనావత్ రాములుకు వృద్ధాప్య పెన్షన్, అయన కుమార్తె సాయికు వితంతు ఫించన్ రూ.7 వేలు అందించానని చెప్పారు. అలాగే ఇల్లు కట్టుకునేందుకు లక్షా 80 వేలు ఆర్థిక సాయం ఇస్తానని.. వెంటనే ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చానన్నారు. ప్రతి ఏడాదికి రూ. 33,100 కోట్లు పేదవారి పెన్షన్ కోసం ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఐదేళ్లలో లక్షా 65 వేల కోట్లు పెన్షన్ల కోసం కేటాయిస్తామని తెలిపారు. పెంచిన పెన్షన్లు ఇస్తామని చెప్పిన హామీని 24 రోజుల్లోనే పూర్తి చేయడం తమ కమిట్మెంట్ అని చెప్పారు. ఎన్టీఆర్ హయాంలో రూ. 35తో ప్రారంభమైన పెన్షన్ ఇప్పుడు రూ. 4వేలకు చేరిందన్నారు. తన ప్రభుత్వ హయాంలోనే రూ. 2,840 పెరిగిందని వెల్లడించారు. గత ఐదేళ్ల పాలన ఒక పీడకల అని విమర్శించారు. ఇలా ఆనందంగా మాట్లాడుకున్న రోజులు గతంలో లేవన్నారు. గతంలో ఏపీ బ్రాండ్ దెబ్బతినిందని చెప్పారు. ప్రభుత్వం దివాలా తీసింది.. అప్పు ఎంతుందో తనకు, తనతోపాటు ఆఫీసర్లకు కూడా తెలియడం లేదన్నారు. పోలవరం పూర్తైతే ఉంటే ప్రతి ఎకరాకు నీరు ఇచ్చేవాళ్ళమన్నారు. ఎలాంటి వారు సీఎంగా ఉండాలో నిరూపించాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. అబద్దాలకోరును శాశ్వతంగా రాజీయాల నుంచి భూసమాధి చేస్తామన్నారు. ప్రజలకు సేవకులుగా ఉంటాం తప్ప పెత్తందారులుగా కాదని తెలిపారు సీఎం చంద్రబాబు. ప్రతి ఒక్క పేదవాడి ఆదాయం పెంచి పేదరికం లేని సమాజం చూడాలన్నదే తన ఆశయం అని స్పష్టం చేశారు.

# మళ్లీ 1995 నాటి సిఎంను చూస్తారు

తనతో పాటు అధికారులు కూడా పరుగెత్తాల్సిందే

పెన్షన్ల పంపిణీలో సిఎం చంద్రబాబు వ్యాఖ్యలు



అమరావతి,జూలై1 : మళ్లీ 1995 నాటి సిఎంను చూస్తారని, పాలనలో వేగంగా దూసుకుపోతానని సిఎం చంద్రబాబు అన్నారు. తన ఆలోచనలకు అనుగుణంగా అధికారులు కూడా మారాలని అన్నారు. పెనుమాక సభలో మాట్లాడుతూ ప్రజల సంఓఏమం లక్ష్యంగా పాలన సాగిస్తున్నామని అన్నారు. గతంలో పరదాల సీఎంను మనం చూశామని.. ఇప్పుడు ప్రజల ముఖ్యమంత్రిని చూస్తున్నామని మంత్రి నారా లోకేశ్ అన్నారు. పింఛన్ల పంపిణీ అనంతరం మంగళగిరి నియోజకవర్గం పెనుమాకలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబుతో కలిసి మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్, చంద్రబాబు మధ్య సరదా సంభాషణ జరిగింది. అధికారులు సెట్ అయ్యేందుకు ఇంకా టైమ్ పడుతుందనుకుంటా సర్.. ఇంకా పరదాలు కడుతున్నారు అని లోకేశ్ అనగానే.. లేదు సెట్ అయ్యారని చంద్రబాబు బదులిచ్చారు. కొంతమంది ఇంకా పరదాలు కట్టడం మానుకోలేదని.. బతిమిలాడి తీయిస్తున్నామని లోకేశ్ చెప్పారు. మళ్లీ అలాంటివి పునరావృతమైతే పరదాలు కట్టినవారిని సస్పెండ్ చేయడం తప్ప వేరే మార్గం ఉండదని సీఎం అన్నారు. ఎవరైనా సరే పాత రోజులు మరిచిపోవాలి. ఫిర్యాదులు వస్తే మాత్రం చర్యలు తప్పవు. రివర్స్ పోయే బండిని పాజిటివ్ వైపు నడిపిస్తున్నాం. స్పీడ్ పెంచడం తప్ప వెనక్కి వెళ్లే పరిస్థితి ఎవరికీ ఉండకూడదు. ఆ ఆలోచనే రాకూడదు. అలా ఉండకపోతే ఒక్క షాక్ ట్రీట్‌మెంట్ ఇస్తే అందరూ సెట్ అయిపోతారు. దానికి నేను సిద్ధంగా ఉన్నా. ప్రారంభం కాబట్టి స్లోగా వెళ్తున్నా.. ఇక స్పీడ్ పెంచాలి. ఈ ప్రభుత్వంలో 1995 నాటి ముఖ్యమంత్రిని చూస్తారు. చరిత్ర గుర్తు పెట్టుకోవాలి.

# వలంటీర్లు లేకుంటే పెన్షన్లు రావని దుష్ప్రచారం

అవినీతి లేకుండా పెంచిన పెన్షన్లు ఇస్తున్నాం

మనకోసం కాకుండా...భవిష్యత్ తరాల కోసం పనిచేస్తా

నిధులు లేకపోవడంతో జీతం తీసుకోవద్దనుకుంటున్నా

గొల్లప్రోలులో పెన్షన్ల పంపిణీ చేపట్టిన డిప్యూటి సిఎం పవన్

పిఠాపురం,జూలై1 : వలంటీర్లు లేకుంటే పెన్షన్లు రావని ప్రచారం చేశారని, కానీ అది అబద్ధమని ఇప్పుడు తాము రుజువు చేశామని డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ అన్నారు. గతంలో పెన్షన్లలో కొంత లంచానికి పోయేదని ఇప్పుడా బాధ లేదన్నారు. ప్రభుత్వ యంత్రాంగం అంతా సిఎవ చంద్రబాబు ఆదేశాలతో రంగంలోకి దిగి, పెన్షన్ల పంపిణీ చేపట్టారని అన్నారు. తాను పూర్తి జీతం తీసుకుని పని చేద్దామనుకున్నానని.. కానీ పంచాయతీ రాజ్ శాఖలో నిధుల్లేవు. ఎన్ని రూ.వేల కోట్ల అప్పులు ఉన్నాయో తెలియడం లేదని అందుకే జీతం వదిలేస్తున్నానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. కాకినాడ జిల్లా గొల్లప్రోలులో సోమవారం నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. 'ఒక్కో విభాగం తవ్వే కొద్దీ



లోపలికి వెళ్తూనే ఉంది. ఇవన్నీ సరిచేయాలి. శాఖ అప్పుల్లో ఉన్నప్పుడు నాలాంటివాడు జీతం తీసుకోవడం చాలా తప్పు అనిపించింది. అందుకే జీతం వదిలేస్తున్నాను అని చెప్పా. దేశం కోసం నేల కోసం పని చేస్తా అని స్పష్టం చేశారు. మన పిల్లల భవిష్యత్ కోసం పని చేద్దామని, తను నిజాయితీగా పని చేస్తాని హామీ ఇచ్చారు. ఇకపోతే వ్యాప్తంగా పెన్షన్ల పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ క్రమంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సోమవారం పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలులో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. లబ్దిదారులకు పెన్షన్లు అందజేసారు. పవన్ హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో రాజమండ్రి ఎయిర్ పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి గొల్లప్రోలుకు బయలుదేరి వచ్చారు. భారీ మెజారిటీతో గెలిపించిన పిఠాపురం ప్రజలకు రుణపడి ఉంటానని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. శాఖలపై అధ్యయనానికి కొంత సమయం తీసుకున్నా. తక్కువ చెప్పి ఎక్కువ పని చేయాలనుకుంటున్నా. అధికారంలోకి వచ్చాక పింఛన్లు పెంచి ఇచ్చామే తప్ప తగ్గించలేదు. రాష్ట్రానికి సంక్షేమంతో పాటు అభివృద్ధి కావాలి.గత ప్రభుత్వంలో పంచాయతీ నిధులు ఎటు వెళ్లాయో తెలియట్లేదు. వందలకోట్ల రూపాయలతో రుషికొండలో ప్యాలెస్ కట్టుకున్నారు. అవే నిధులు ఉపయోగిస్తే కొంత అభివృద్ధి జరిగేది. నా వైపు నుంచి ఎలాంటి అవినీతి ఉండదు. పర్యావరణ శాఖను బలోపేతం చేస్తాం. గోదావరి పారుతున్నా తాగునీటికి ఇబ్బందులున్నాయి. గతంలో జల్‌జీవన్ మిషన్ నిధులున్నా ఉపయోగించలేదు. కనీసం మ్యాచింగ్ గ్రాంట్లు కూడా ఇవ్వలేదు. క్యాంపు ఆఫీస్‌లో మరమ్మతుల గురించి అధికారులు అడిగితే ప్రస్తుతానికి ఏమీ చేయొద్దని చెప్పా. అవసరమైతే కొత్త ఫర్నిచర్ నేనే తెచ్చుకుంటానని తెలిపాను. సచివాలయం నుంచి సిబ్బంది వచ్చి వేతనాలకు సంబంధించిన పత్రాలపై సంతకాలు పెట్టమంటే నాకు మనస్కరించలేదు. జీతం తీసుకుని పనిచేద్దామనుకున్నా.. కానీ పంచాయతీ రాజ్ శాఖలో నిధుల్లేవు. ఎన్ని వేలకోట్ల రూపాయల అప్పులు ఉన్నాయో తెలియడం లేదు. ఒక్కో విభాగం తవ్వే కొద్దీ లోపలికి వెళ్తూనే ఉంది. ఇవన్నీ సరిచేయాలి. శాఖ అప్పుల్లో ఉన్నప్పుడు నాలాంటివాడు జీతం తీసుకోవడం చాలా తప్పు అనిపించింది. అందుకే జీతం వదిలేస్తున్నాను అని చెప్పా. దేశం కోసం, నేల కోసం పనిచేస్తున్నానని తెలిపాను. నైపుణ్య శిక్షణ కేంద్రాల ద్వారా యువతలో ప్రతిభను వెలికితీయాలి. రాష్ట్ర అభివృద్ధి, ప్రజాసంక్షేమం కోసమే నేనున్నా. విజయయాత్రలు మాత్రమే చేయడానికి నేను సిద్ధంగా లేను. గెలిచినందుకు ఆనందం లేదు.. పనిచేసి మన్ననలు పొందితేనే ఆనందం. పిఠాపురాన్ని దేశంలో మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలనేది నా ఆకాంక్ష. కాలుష్యం లేని పరిశ్రమలు ఇక్కడికి రావాలి. విదేశాలకు వెళ్లే వారికి శిక్షణ ఇప్పించి పంపాలి

# లోక్ సభ నుంచి విపక్షాలు వాకౌట్

ఢిల్లీ: లోక్ సభలో సోమవారం 'నీట్' రచ్చ కాక పుట్టించింది. నీట్ పై చర్చ జరపాలని విపక్షాలు పట్టుబట్టగా, స్పీకర్ దానికి అనుమతి ఇవ్వలేదు. దాంతో ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. నేడు లోక్ సభ ప్రారంభమయ్యాక రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను అనురాగ్ ఠాకుర్ ప్రారంభించారు. సభ ప్రారంభమయ్యాక గందరగోళం చోటుచేసుకుంది.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ విషయంపై చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. ఎన్ టిఏ వైఫల్యంపై చర్చించాలని కాంగ్రెస్ ఎంపీ వాయిదా తీర్మానం నోటీసు ఇచ్చారు.రాహుల్ గాంధీ మైక్ స్విచ్ ఆఫ్ పై స్పీకర్ ఓం బిర్లా వివరణ ఇచ్చారు. నీట్ పై ఒకరోజు చర్చకు అవకాశం ఇవ్వాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పీకర్ ను కోరారు. కాగా నీట్ అంశంపై బిఏసిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పీకర్ బిర్లా అన్నారు. నీట్ పై చర్చకు అనుమతించకపోవడంతో విపక్షాలు వాకౌట్ చేశాయి.



## వైద్య వృత్తి మనుషులకు పునర్జన్మ నిచ్చే మహాశక్తి

-లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్.

కరోనా లాంటి ప్రాణాంతకమైన వ్యాధి ప్రబలిన సమయంలో కూడా వైద్యులు తమ ప్రాణాలను కూడా లెక్కచేయకుండా వైద్య సహకారాన్ని అందించారని ప్రముఖ కంటి వైద్య నిపుణులు లయన్ డాక్టర్ జయప్రకాష్ అన్నారు. వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్త బస్టాండ్ సమీపంలోని ఆద్య వైద్యశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ఆధ్వర్యంలో జరిగిన వైద్యుల సన్మాన కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ ప్రతినిధి లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షతన జనరల్ మరియు లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ఆర్. ప్రణీత్, లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రత్యూష, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ జయప్రకాష్, ప్రముఖ చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ వి. రమేష్ ,డాక్టర్ అపర్ణ తదితరులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ఆర్. ప్రణీత్ మాట్లాడుతూ వ్యాధిని ప్రాథమిక దశలోనే గుర్తించి నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించడం పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు .లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రత్యూష మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సహకారంతో త్వరలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించనున్నామన్నారు. చిన్నపిల్లల వైద్య నిపుణులు లయన్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ పసిపిల్లల్లో వారి అనారోగ్యాన్ని గమనించి నిర్లక్ష్యం చేయకుండా తల్లిదండ్రులు వైద్యులను వెంటనే సంపాదించాలన్నారు. లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడంలో తన వంతు సహకారం అందిస్తామన్నారు. కార్యక్రమంలో లయన్స్ జిల్లా అధికారి లయన్ పి. వెంకటేశ్వర్లు ,లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్ మాజీ అధ్యక్షురాలు లయన్ రాయపాటి నాగలక్ష్మి ,లయన్ ఎస్ .వి అనూష ,ఉపాధ్యక్షులు లయన్ పవన్ కుమార్, డాక్టర్ అపర్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కేకును కట్ చేసి అందరి వైద్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## వైభవంగా శ్రీ వకుళమాత ఆలయ వార్షికోత్సవం

తిరుపతి సమీపంలోని పాత కాల్వ వద్ద పేరూరు బండపై ఉన్న శ్రీ వకుళమాత ఆలయంలో ఆదివారం వార్షికోత్సవ ఉత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి, తోమాల, సహస్రనామార్చన నిర్వహించారు. అనంతరం ఉదయం 8 గంటలకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షబందనం, అగ్ని ప్రతిష్ట, కలశారాధన, మహాశాంతి హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం ఉదయం 11 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు అమ్మవారి ఉత్సవర్లకు అష్టోత్తర కలశాభిషేకం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డప్యేటి ఈవో శ్రీమతి వరలక్ష్మి, విజిఓ శ్రీ బాలిరెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివకుమార్, ఇతర అధికారులు, విశేష సంఖ్యల భక్తులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

మంగళవారం 02-07-2024

## ఆశల పల్లకీలో కొత్త బడ్జెట్...

మౌలిక సదుపాయాల రంగంపై బడ్జెట్‌లో కేటాయింపులు అంత ఎక్కువ కాకుండా నెమ్మదించాలని ఒత్తిడి ఉన్నప్పటికీ రైల్వే రంగం పై మాత్రం వచ్చే బడ్జెట్‌లో కేటాయింపులు ఎక్కువగా ఉండే అవకాశం కనిపిస్తోంది. కనీసం ఎలా లేదనుకున్నా ఆర్థికంగా ప్రభుత్వం చేయూత ఇవ్వక తప్పదు. దేశ జిడిపిలో 3.4% ప్రాతినిధ్యం వహిస్తున్న మౌలిక సదుపాయాల రంగానికి 202425 ఆర్థిక సంవత్సర మధ్యంతర బడ్జెట్‌లో రూ. 11.11 లక్షల కేటాయింపులు జరిగాయి. ఇప్పుడు పూర్తిస్థాయి బడ్జెట్‌లో కేటాయింపులు మధ్యంతర బడ్జెట్‌లో ప్రకటించిన స్థాయితో సమానంగా ఉండవచ్చు. ఆ కేటాయింపులు 2.6 ట్రిలియన్ కోట్ల రూపాయల వరకు ఉండవచ్చునని రైల్వే మంత్రిత్వ శాఖకు చెందిన ఒక అధికారి అంచనా ప్రకారం తెలుస్తోంది. ఫిబ్రవరిలో 2024-25 మధ్యంతర బడ్జెట్ సమర్పించినప్పుడు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మౌలిక సదుపాయాల కల్పనలో గణనీయమైన ప్రగతిని సాధించినట్టు ప్రకటించారు. రైల్వేస్‌కు అదనపు బడ్జెట్ వనరులు రూ. 10,000 కోట్లు కాకుండా గ్రాస్ బడ్జెట్ సపోర్టు (జిబిఎస్)గా రూ. 2,52,200 కోట్లు నిధులు కల్పించారు. 202223 ఆర్థిక సంవత్సరంలో రూ. 1.37 లక్షల కోట్ల స్థూల బడ్జెట్ మద్దతు ఉండగా, అంతకు ముందటి సంవత్సరం అనుసరించిన బడ్జెట్ ట్రెండే కొనసాగింది. ఈ కేటాయింపు 201314 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన మొత్తం కంటే తొమ్మిది రెట్లు ఎక్కువని సీతారామన్ ప్రకటించారు. ఇప్పుడు ఫిబ్రవరి నాటి మధ్యంతర బడ్జెట్‌లో కొన్ని రంగాలకు ప్రాధాన్యం ఇచ్చారు. రైల్వే కారిడార్లు, పిఎం గతిశక్తి పథకం కింద మూడు ప్రధార రైల్వే కారిడార్లు గుర్తించారు. ఇవన్నీ లాజిస్టిక్ సామర్థ్యాన్ని మెరుగుపర్చడం, ఖర్చులను తగ్గించడం తదితర లక్షాలతో కూడుకున్నాయి. కారిడార్లలో ఎనర్జీ, మినరల్, సిమెంట్ కారిడార్లు, పోర్టు కనెక్టివిటీ కారిడార్లు, హైట్రాఫిక్ డెన్సిటీ కారిడార్లు, రైల్వే అప్‌గ్రేడ్లు ఉన్నాయి. రైల్వే వ్యవస్థను ఆధునీకరించే క్రమంలో 40 వేల సాధారణ రైలు బోగీలను వందేభారత్ ప్రమాణాలతో మార్పు చేయనున్నారు. రాబోయే 25 సంవత్సరాలలో లక్ష కిలో మీటర్ల ట్రాక్‌ను వేయాల్సిన అవసరం ఉందని అంచనా. మరిన్ని సరకుల తరలింపు రోడ్ల నుండి రైల్వేలకు మారే అవకాశం కనిపిస్తోంది. 15 సంవత్సరాలలో 7000 నుంచి 8000 కొత్త రైలు సెట్‌లను కొనుగోలు చేయడానికి రూ. లక్ష కోట్ల ప్రణాళికను ప్రతిపాదించారు. ఇప్పుడు పూర్తి స్థాయి బడ్జెట్ సమర్పిస్తారు కాబట్టి ఈ మేరకు మౌలిక సదుపాయాల రంగానికి ఆర్థిక ప్రోత్సాహం కొనసాగిస్తారన్న ఆశలు కనిపిస్తున్నాయి. మధ్యంతర బడ్జెట్‌లో రోడ్లు, జాతీయ రహదార్ల నిర్మాణానికి రూ. 2.78 ట్రిలియన్ కోట్లు కేటాయించారు. ఈ నిధులు వ్యయం దాదాపు పూర్తి కావస్తోంది. తరువాత భారీ కేటాయింపులు రైల్వేకు అవసరమవుతాయి. రైల్వేలపై ఖర్చు చేయడంలో మాంద్యం పనికి రాదు. ఎందుకంటే రవాణా ఖర్చును జిడిపి శాతం ప్రకారం తగ్గించాలన్న లక్షం నెరవేర్చక తప్పదు. రైల్వే మౌలిక సదుపాయాలకు సంబంధించి వ్యాగన్లు, కోచ్‌లు, సిగ్నలింగ్, కొత్త లైన్లు, గేజ్ మార్పిడి, హైస్పీడ్ రైళ్లు ఈ విధంగా ప్రతి విభాగానికి భారీగా పెట్టుబడి పెట్టవలసి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. పశ్చిమ బెంగాల్‌లో ఇటీవల జరిగిన ఘోర రైలు ప్రమాదం, కవచ్ ఆటోమేటిక్ రైలు భద్రత వ్యవస్థ ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని దృష్టిలో పెట్టుకుని ప్యాసింజర్ల భద్రత, సౌకర్యాలకే కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలనుకుంటోంది. మూలధన వ్యయం (కాపెక్స్) మాటల్లో చెప్పాలంటే జిబిఎస్ (గ్రాస్‌బడ్జెటరీ సపోర్టు) వాటా గత కొన్నేళ్లుగా పెరుగుతోంది. అదే సమయంలో అదనపు బడ్జెట్ వనరులు (ఇబిఆర్)బాగా తగ్గాయి. ఈ మేరకు ఐఆర్‌ఎఫ్‌సి, ఇనిస్టిట్యూషనల్ ఫైనాన్సింగ్, ఎఫ్‌డిఐ, పబ్లిక్ ప్రైవేట్ పార్టనర్‌షిప్స్ ఇవన్నీ ఇబిఆర్‌లో సమన్వయం కావలసి ఉంటుంది. ఇబిఆర్ దిశగా కేటాయింపులు చేయడమంటే పెట్టుబడులు పెట్టడంలో ప్రభుత్వం ఆలస్యం చేసే అవకాశం ఉంటుంది. బడ్జెట్ మద్దతుతో ఎక్కువ నిధులు వ్యయం చేయడానికి వీలవుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం కూడా సీరియస్‌గా నిధుల ఖర్చును పర్యవేక్షించ గలుగుతుంది. ఈ నేపథ్యంలో రిజర్వుబ్యాంక్ ఆఫ్ ఇండియా రికార్డు స్థాయిలో రూ. 2.11 ట్రిలియన్ కోట్లు డివిడెండ్ రూపంలో ప్రభుత్వానికి సమకూర్చడానికి సిద్ధమవుతోంది. ఈ మొత్తాన్ని ప్రభుత్వం అత్యంత నైపుణ్యంగా వ్యయం చేయవలసి వస్తుంది. భారీ వినియోగానికి, ఉన్నతమైన పెట్టుబడి ప్రణాళికలకు మధ్య సమతూకం పాటించక తప్పదు. పూర్తి బడ్జెట్‌లో కేటాయించిన నిధులు కొంత వరకు ప్రైవేట్‌పరంగా వినియోగించడానికి మళ్లిస్తారన్న భయాందోళనలు మొదట్లో తలెత్తాయి. ఫలితంగా రోడ్లు, రైల్వేలు వంటి రంగాలకు నిధుల వ్యయంలో కోత కనిపించేది. కానీ ఇప్పుడు ఆయా రంగాలకు నిధుల కేటాయింపునకు ఎక్కువ అవకాశాలు కనిపిస్తున్నాయి.

## భర్తకు మూడో పెళ్లి చేసిన భార్యలు

కాకినాడ, జూలై 1, భార్యనే మోయడం కష్టం అనుకుంటున్నార ఇప్పటి జనరేషన్‌లో కొందరు కుర్రాఇద్దరు భార్యలు.. కానీ అల్లూరి జిల్లాలో అయితే ఇద్దరు భార్యలతో ఎంచక్కా సంసారం సాగించే ఓ భర్త.. ఇప్పుడు ముచ్చటగా మూడో భార్యను పెళ్లి చేసుకున్నాడు. అది కూడా అఫీషియల్‌గానే.. అందుకు అప్పటికే ఉన్న ఇద్దరు భార్యలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. అంతేనా.. వారిద్దరూ పెళ్లి పెద్దల్లా మారి అన్ని తామై చూసుకున్నారు. హ్యాపీగా బంధుమిత్రులను ఆహ్వానించారు. మా భర్తకు మూడో పెళ్లికి అందరూ వచ్చి ఆశీర్వదించాలని శుభలేఖలు కూడా పంచారు. మీ నిండు మనసుతో ఆశీర్వదించి మా ఆతిథ్యం స్వీకరించ ప్రార్థన అంటూ ప్రతి ఒక్కరి గడపకు వెళ్లి? పెళ్లి కార్డు ఇచ్చి మరి ఆహ్వానం పలికారు. ఇంతకీ ఇద్దరి భార్యల సమ్మతితో మూడో భార్యను సొంతం చేసుకున్న ఆ లక్కీయస్ట్ ఫెలో ఎవరో తెలుసుకోవాలని మీకు ఉందా.. పదండి డీటేల్స్‌లోకి వెళ్తాం. అది అల్లూరి జిల్లా ఏజెన్సీలోని పెదబయలు మండలం గుల్లెలు పంచాయితీ కించూరు గ్రామం. అక్కడ సాగేని పండన్న.. పార్వతమ్మను తొలుత వివాహం చేసుకున్నాడు. ఆ తర్వాత కొన్నాళ్లకు అప్పలమ్మను కూడా మొదటి భార్య అంగీకారంతో పెళ్లాడాడు. అలా ఇద్దరు భార్యలతో పండన్న సంసార జీవితం సాఫీగానే సాగిపోతుంది. ఏనాడు ఎటువంటి కుటుంబ కలహాలు లేకుం..డా ఆ ఇద్దరు భార్యలు భర్తను చక్కగా చూసుకుంటున్నారు. అయితే.. అప్పటికే ఇద్దరు భార్యలు ఉన్న పండన్న.. లక్ష్మి అనే మరో యువతిపై మనసు పారేసుకున్నాడు. ఆమెది జి మాడుగుల మండలం కిల్లంకోట పంచాయతీ బందవీధి గ్రామం. లక్ష్మిని ఇష్టపడ్డ విషయం .. తనను ఎంతగా ప్రేమించే ఇద్దరు భార్యలకు చెప్పాడు. దీంతో తన భర్త ఆనందంలో తమ ఆనందం చూసుకునే ఆ ఇద్దరు భార్యలు పండన్నను ప్రోత్సహించారు. దీంతో ఇక పండన్న వెనక్కి తగ్గలేదు. ఎలాగైనా ఆమెను వివాహం చేసుకొని తమ జీవితంలోకి ఆహ్వానించాలని అనుకున్నాడు. అంతే.. ఆ ఇద్దరు భార్యలతో రాయభారం పంపాడు. పెద్దలు కూడా అంగీకరించడంతో.. లక్ష్మిని పండన్నకు ఇచ్చి వివాహం చేసేందుకు సిద్ధమయ్యారు. ఇక.. ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు. పండన్నకు తల్లిదండ్రులు లేరు.. దీంతో ఇద్దరు భార్యలే అతనికి సర్వస్వం. వాళ్లు కూడా అదే స్థాయిలో పండన్నను ప్రాణానికి మించి చూసుకుంటున్నారు. ఇక పెళ్లి పెద్దలు కూడా వాళ్ళిద్దరే అయ్యారు. శుభలేఖల్లో కూడా.. ఆ ఇద్దరు భార్యలే అందరిని ఆహ్వానిస్తున్నట్టు ముద్రించారు. ఇంటింటికి వెళ్లి శుభలేఖలను పంచారు. బంధుమిత్రులను ఆహ్వానించారు. 'తల్లిదండ్రులు లేని పండన్న ఇద్దరు భార్యలే సర్వస్యం అయ్యి పెళ్లి పెద్దలుగా దగ్గరుండి వివాహం జరిపించారు. శుభలేఖల్లో సైతం వారి పేర్లే వేసి అందరినీ ఆహ్వానిస్తున్నట్లుగా ముద్రించారు. 'మీ రాకను ప్రేమతో ఆహ్వానిస్తూ.. నిండు మనసుతో ఆశీర్వదించి మా ఆతిథ్యం స్వీకరించ ప్రార్థన. ఆహ్వానితులు సాగేని పార్వతమ్మ, సాగేని అప్పలమ్మ' అంటూ ఇంటింటికీ వెళ్లి పెళ్లి పత్రికలు అందించి ఆహ్వానించారు. ఈ నెల 25న ఉదయం 10 గంటలకు కించూరులో వివాహం జరిగింది. పండన్న బంధు మిత్రులు, గ్రామ పెద్దలు అంతా కూడా ఈ వివాహానికి హాజరయ్యారు. ఈ పెళ్లి పత్రిక, పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. నెటిజన్లు లక్కీయెస్ట్ వ్యక్తి అంటూ కామెంట్స్ చేస్తున్నారు. మీ రాకను ప్రేమతో ఆహ్వానిస్తూ.. నిండు మనసుతో ఆశీర్వదించి మా ఆతిథ్యం స్వీకరించ ప్రార్థన.. అంటూ ఆ ఇద్దరు భార్యలు సాగేని పార్వతమ్మ, సాగేని అప్పలమ్మ..' అంటూ శుభలేఖను ముద్రించి ముగించారు. జూన్ 25 ఉదయం 10 గంటలకు కించూరులో వివాహం జరిగింది. నవవధువు లక్ష్మి తరపు బంధువులు, మూడో పెళ్లి చేసుకుంటున్న పండన్న బంధుమిత్రులు, గ్రామ పెద్దలు కూడా వివాహానికి హాజరయ్యారు. అదే స్థాయిలో విందు కూడా ఏర్పాటు చేశారు. అందరూ కలిసి గ్రాండ్‌గా పండన్న లక్ష్మీల వివాహాన్ని జరిపించారు. సంసారం సుఖసంతోషాలతో సాగిపోవాలని ఆశీర్వదించారు. ఇదండీ ఇద్దరు భార్యల చేతుల మీదుగా ముచ్చటగా మూడో పెళ్లి చేసుకున్ పండన్న వివాహ వేడుక విశేషాలు. నిజంగా ఎంత లక్కీ యెస్ట్ ఫెల్లో గురూ నువ్వు అంటూ కామెంట్స్ పెడుతన్నారు ఈ విషయం తెలిసిన నెటిజన్లు.

## బీహార్ దారిలో ఆంధ్రా నేతలు ..?

విజయవాడ, జూలై 1, ప్రత్యేకహోదా అంశానికి ఏపీ రాజకీయాల్లో ప్రత్యేక అధ్యాయం ఉంది. 2014లో ఎన్డీఏ కూటమికి.. తర్వాత 2019లో జగన్ విజయానికి సహకరించింది. 2024కి వచ్చే సరికి ఎవరూ పట్టించుకోలేదు. ఎన్నికల అస్త్రం కాలేదు. జేడీ లక్ష్మినారాయణ లాంటి వాళ్లు సొంత పార్టీ పెట్టుకుని ప్రత్యేక హోదా నినాదం వినిపించినా ఆ బలం సరిపోలేదు. కాంగ్రెస్ పార్టీ తాము వస్తే మొదటి సంతకం హోదాపై పెడతామన్నా ప్రజలు లైట్ తీసుకున్నారు. కానీ ఎన్నికలు అయిపోయిన తర్వాత ఇప్పుడు ప్రత్యేకహోదా తెరపైకి కు వచ్చింది. కేంద్రంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోంది. టీడీపీతో పాటు కింగ్ మేకర్‌గా బీహార్‌కు చెందిన జేడీయూ కూడా కీలకంగా ఉంది. ఆ పార్టీ బీహార్‌కు స్పెషల్ స్టేటస్ అడుగుతోంది. కానీ ఏపీలో టీడీపీ సైలెంట్‌గా ఉంటోంది. ఇప్పుడు ఇదే జగన్‌కు అస్త్రం అయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే జగన్ అందుకుంటారా లేదా అన్నదే కీలకం.. బీహార్ సీఎం నితీష్ కుమార్ బీహార్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ కేంద్రం ముందు ప్రతిపాదన పెట్టారు. ఈ ప్రతిపాదనకు జేడీయూ పార్టీ ఆమోదం తెలిపింది. నితీష్ కుమార్, ఆయన పార్టీ తమ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో పాటు యావత్ దేశ వ్యాప్తంగా రాజకీయ తుఫాను రేపారు. జేడీయూ డిమాండ్ చేస్తున్న ప్రత్యేక హోదా.. టీడీపీకి ఇబ్బంది కరమే. నిజానికి టీడీపీ ప్రత్యేకహోదా గురించి చెప్పలేదు. హోదా ఇవ్వలేదని కేంద్రం నుంచి బయటకు వచ్చి ఎన్డీఏకి వ్యతిరేకంగా పోటీ చేస్తే ప్రజలు ఆదరించలేదు. ఇటీవలి ఎన్నికల్లో హోదా ఇస్తామని కానీ..తెస్తామని కానీ ఎక్కడా చెప్పలేదు. అయితే నితీష్ కుమార్ కేంద్రంలో తమ పార్టీ మద్దతు అవసరం కాబట్టి ఆయన తరచూ హోదా ప్రస్తావన తెస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో చంద్రబాబు నాయుడు కీలకంగా మారినప్పుడు హోదాతోపాటు అమరావతి నిర్మాణానికి నిధులు వంటి కీలక విషయాలను షరతులుగా పెట్టి ఉంటారని అనుకున్నారు. అయితే బేషరతుగా మద్దతిస్తున్నామని రాష్ట్రానికి ఏం కావాలో అది తెచ్చుకుంటామని టీడీపీ చెబుతోంది. అయితే జగన్ మాత్రం.. ప్రత్యేకహోదా అడగకపోవడం పెద్ద పాపమని..తమ పార్టీ అంతర్గత సమావేశంలో వ్యాఖ్యానించారు. 2019 ఎన్నికల సమయంలో 25 మంది ఎంపీలను ఇవ్వండి కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని అన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రానికి మన అవసరం లేదని, వారే స్వయంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతున్న కారణంగా ప్రత్యేక హోదాను డిమాండ్ చేయలేకున్నానని తన నిస్సహాయతను బహిరంగంగానే చెప్పారు. కానీ రాజ్యసభలో వైసీపీ సపోర్ట్ బీజేపీ చాలా ఇబ్బంది పడేది. అయితే ప్రతీ సారి బీజేపీకి మద్దతు ఇచ్చారు కానీ హోదాను డిమాండ్ చేయలేదు. ప్రత్యేక హోదా అంశం ఉపయోగించుకుంటే వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేతిలో వజ్రాయుధంలా మారే అవకాశం ఉంది. ప్రత్యేక హోదా అంశానికి ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తుందా లేదా అన్నది చెప్పడం కష్టం. ఎందుకంటే గతంలో ఈ హోదా పేరుతో అన్ని పార్టీలు ఓట్లు పొందాయి. ఎవరూ ఇవ్వలేదు .. తీసుకురాలేదు. హోదా విషయంలో ప్రజలు ఆసక్తి కోల్పోయారు. అందకే గత ఎన్నికల్లో కాంగ్రెస్ అన్నా..జేడీ లక్ష్మినారాయణ పోరాటం చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పైగా ఐదు వందల కోట్ల రూపాయలతో ప్యాలెస్ కట్టుకున్న జగన్.. రాష్ట్రానికి ప్రత్యేకహోదా అవసరమైని ఉద్యమం చేస్తే కా?స్త కామెడీ అవుతుంది. అయినా సరే ప్రజల్లోకి వెళ్లేందుకు జగన్ కు ప్రత్యేక ఆయుధం దొరికినట్లే అవుతుంది. జగన్ వెనుక ఉన్న కే?ల లగేజీ కావొచ్చు.. మరో అంశం కావొచ్చు ఎన్డీఏకి వ్యతిరేకంగా వెళ్లడానికి జగన్ సిద్దంగా లేరు. స్పీకర్ ఎన్నికలోనూ ఆయన ఏకపక్షంగా మద్దతు ప్రకటించారు. తర్వాత ఏదైనా అవసరం వచ్చినా ఆయన మద్దతిస్తారు. అలాంటిది ఇప్పుడు హోదా విషయంలో ఎన్డీఏను విలన్ ను చూసి ప్రజల్లోకి వెళ్తారా అన్నది పెద్ద ప్రశ్న. ఆయన బీజేపీని ఇరుకున పెట్టే పనులు ఇప్పుడల్లా చేయలేరని..చేస్తే ఆయన రిస్క్ తీసుకున్నట్లేనని అంటున్నారు. అందుకే జగన్మోహన్ రెడ్డి అనివార్యంగా అందివచ్చిన అవకాశాన్ని వదులుకోక తప్పదని అంచనాకు వస్తున్నారు. మరి జగన్ ఈ అంచనాల్ని తలకిందులు చేస్తారా ? హోదా కోసం ఎన్డీఏపై యుద్ధం ప్రకటిస్తారా ?అయితే బీహార్ సీఎం తన రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించుకోవడానికే ఇలా రాజకీయం చేస్తున్నారన్న అభిప్రాయం ఉంది. బీహార్ తో పాటు ఏపీకి కూడా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తారని అంటున్నారు. అయితే ఇది ఏ రూపంలో చేస్తారన్నది మాత్రం క్లారిటీ లేదు. మరోసారి బీజేపీకి ప్రత్యేకహోదా మరకలు అంటించే ప్రయత్నం చేస్తే ఆ పార్టీ అగ్రనేతలు సహించే అవకాశం ఉండదన్న గుసగుసలు మాత్రం వినిపిస్తున్నాయి.

## భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలి

పరవాడ,భారత న్యాయ సంహిత చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం లంకెలపాలెం - పరవాడ రోడ్డుపై పరవాడ మండల ఆటో రిక్షా కార్మిక సంఘం సిఐటియు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేశారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి.సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం భారతీయ న్యాయ సంహిత 2023 పేరు మీద డిసెంబర్ 21వ తేదీన పార్లమెంటులో బిల్లుని ఆమోదించింది దానికి రాష్ట్రపతి డిసెంబర్ 25వ తేదీన ఆమోద ముద్ర వేశారు ఆ చట్టంలోని సెక్షన్ 106 (1) (2) ప్రకారం యాక్సిడెంట్ కేసులలో డ్రైవర్లకి 7 సంవత్సరాల వరకు జైలు శిక్ష 10 లక్షల వరకు జరిమానా విధించబడుతుందని ఇది అత్యంత ప్రమాదకరమైనటువంటిది దీనిని అనకాపల్లి జిల్లా ఆటో రిక్షా కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణమే ఈ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. డ్రైవర్ల మీద తీవ్రమైనటువంటి అలజడి అసంతృప్తి ఆందోళనకి గురిచేస్తూ ఉన్నది అసలు ప్రమాదాలు ఎందుకు జరుగుతున్నాయి కారణాలు ఏంటి అనేటటువంటి పరిశీలించకుండా ప్రమాదాల నివారించడానికి అవసరమైనటువంటి చర్యలు చేపట్టకుండా డ్రైవర్లది పూర్తి బాధ్యత చేయడం సరి కాదని గని శెట్టి అన్నారు. మోటార్ కార్మికులకు అండగా ఉండాల్సిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే వాళ్ల మీద ఎటువంటి చట్టాలు తీసుకొచ్చి జైల్లో పెట్టే విధంగా చట్టం చేయడం దుర్మార్గమని తక్షణమే ఈ చట్టాన్ని రద్దు చేయాలని లేని పక్షంలో ఆందోళన పెద్ద ఎత్తున ఉదృతం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో లంకెలపాలెం ఆటో యూనియన్ నాయకులు ఎస్ గోవిందు, కే అప్పారావు, ఎన్ ముసిలి, డి మధు, వై నాగేష్, ఎస్ సన్యాసిరావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## హోదా పై చంద్రబాబు మాట్లాడడంలేదు - వైఎస్ షర్మిలా రెడ్డి



విజయవాడ,బీహార్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని నితీష్ తీర్మానం చేసి మోడీ ముందట డిమాండ్ పెడితే, ఏపీకి హోదాపై చంద్రబాబు కనీసం నోరు విప్పడం లేదని ఏపీసీసీ ఛీఫ్ వైఎస్ షర్మిలా రెడ్డి అన్నారు. మోడీ సర్కార్ లో కింగ్ మేకర్ గా ఉన్న మీరు, హోదాపై ఎందుకు మౌనం వహిస్తున్నారో రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాలి. రాజధాని లేని రాష్ట్రంగా బీహార్ కంటే వెనకబడి ఉన్నామని మీకు తెలియదా ? 15 ఏళ్లు హోదా కావాలని అడిగిన రోజులు మీకు గుర్తులేదా ? రాష్ట్ర అభివృద్ధిలో ఏపీ 20 ఏళ్లు వెనకబడిందని చెప్పింది మీరే కదా ? హోదా ఇవ్వకుంటే మద్దతు ఉపసంహరణ అని ఎందుకు అడగడం లేదు ? మోసం చేసిన మోడీతో హోదాపై సంతకం ఎందుకు పెట్టించలేరు ? ప్రత్యేక హోదాపై మీ వైఖరి ఏంటో చెప్పాలని, రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రం దగ్గర హోదా డిమాండ్ పెట్టాలని, చంద్రబాబు ని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తోంది.

## దళారీలకు చెక్.!

తిరుపతి, జూలై 1,తిరుమల శ్రీవారి దర్శనం కోసం దేశనలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. భక్తుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని దళారీలు మోసాలకు పాల్పడుతున్నాయి. తిరుమలలో దళారీ వ్యవస్థను నియంత్రించేందుకు టీటీడీ కసరత్తు చేస్తుంది. టీటీడీ ఆన్ లైన్ అప్లికేషన్లను ఆధార్ తో అనుసంధానం చేసేందుకు కసరత్తు చేస్తుంది. శ్రీవారి దర్శనం, వసతి, ఆర్జిత సేవలు, శ్రీవారి సేవ, ఇతర సేవలను భక్తులు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునేందుకు టీటీడీ వీలు కల్పిస్తుంది. టీటీడీ వెబ్‌సైట్‌లో దళారీ బెడదను నియంత్రించేందుకు ఆధార్ లింక్ చేసే సాధ్యాసాధ్యాలపై టీటీడీ పరిశీలిస్తుంది. అప్లికేషన్లకు ఆధార్ లింకు చేసే అంశాలపై జఎఆంఎ అధికారులు టీటీడీకి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. టీటీడీ ఈవో జె.శ్యామలరావు దళారీ వ్యవస్థను నియంత్రించే అంశమై యూఐడీఏఐ అధికారులతో చర్చించారు. దళారుల బెడద తప్పించేందుకు టీటీడీ అప్లికేషన్లను ఆధార్ తో లింక్ చేసే విషయమై దృష్టిసారించారు. ఇందుకు గల సాధ్యాసాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని టీటీడీ ఐటీ విభాగం అధికారులను ఈవో ఆదేశించారు. ఆధార్ ద్వారా భక్తుల గుర్తింపు, పరిశీలన, బయోమెట్రిక్ వెరిఫికేషన్‌తో పాటుగా ఆధార్ డూప్లికేషన్ ఎలా కనిపెట్టాలో జఎఆంఎ అధికారులతో టీటీడీ ఈవో చర్చించారు. తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాలు మరింత రుచిగా, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఈవో కార్యాలయంలో టీటీడీ అధికారులు, డెయిరీ నిపుణులతో ఈవో శ్యామలరావు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఈవో మాట్లాడుతూ... నాణ్యమైన నెయ్యి కొనుగోలు, కొనుగోలు చేసిన నెయ్యిని ప్రస్తుతం పరీక్షిస్తున్న విధంగా కాకుండా మరింత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎలా పరీక్షించాలనే అంశాలపై చర్చించారు. ప్రముఖ డెయిరీ నిపుణులు విజయభాస్కర్ రెడ్డి, సురేంద్రనాథ్ లడ్డు నాణ్యత పెంచేందుకు ఎస్‌ఎస్‌ఐ నిబంధనల ప్రకారం నెయ్యి తయారీ, అగ్ మార్క్, ఫుడ్ సేఫ్టీ అథారిటీ, టీటీడీ నిబంధనల ప్రకారం నెయ్యి నాణ్యత ఎలా ఉండాలనేదానిపై ప్రజెంటేషన్ వివరించారు. లడ్డు నాణ్యత మరింత పెంచడానికి అవసరమైన నెయ్యి కోసం సమగ్ర నివేదిక ఇవ్వాలనీ ఈవో ఆదేశించారు. తిరుమల వచ్చే భక్తులకు దుకాణదారులు అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై టీటీడీ ఈవో శ్యామలరావు ఇటీవల స్పందించారు. శ్రీవారి దర్శనార్థం విచ్చేసి భక్తులకు టీటీడీ నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈవో జె శ్యామల రావు స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులకు కూడా పలు సూచనలు చేశారు. శ్రీనివాసమంగాపురం, శ్రీవారి మెట్టు మార్గంలో దుకాణదారులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు కొంతమంది భక్తులు ఫిర్యాదు చేశారు. టీటీడీ ఈవో ఆదేశాల మేరకు? జేఈఓ (విద్యా, వైద్యం) గౌతమి పర్యవేక్షణలో టీటీడీ ఎస్టేట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి శ్రీవారి మెట్టు వద్ద ఉన్న మూడు షాపులను తనిఖీ చేశారు. ఇందులో షాప్ నంబర్-3లో వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. షాప్ నెంబర్ -3 యాజమానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రూ.25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని టీటీడీ ఇటీవల ఓ ప్రకటనలో తెలిపింది.

## గుంటూరులో కోహినూర్ వజ్రం..?

గుంటూరు, జూలై 1, ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బెల్లంకొండ మండలం కోళ్లూరులో కోహినూర్ వజ్రం దొరికిందని చరిత్ర చెబుతోంది. నిజాం నవాబు కోహినూర్ వజ్రాన్ని చూసి కోయి నహీ నూర్ అన్నాడని అదే కోహినూర్ గా మారిందని చరిత్రకారులు పుస్తకాల్లో రాశారు. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతమంతా పులిచింతల ముంపులో మునిగిపోయింది. కోళ్లూరు తర్వాత అచ్చంపేట మండలం పుట్లగూడెంకు ఎక్కువ మంది వజ్రాల వేట కోసం వెళతారు. ఇక అటు, కృష్ణా జిల్లాలోని తీర ప్రాంతాల్లోనూ వేట సాగిస్తుంటారు. వేట షురూ.. తొలకరి జల్లులతో కొండ కోనల్లో వెదుకులాట ప్రారంభమైంది. తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సద్ది మూటలతో కొండ బాట పడుతున్నారు. కోహినూర్ అంత కాకపోయిన, కనీసం పదో వంతు వజ్రమైనా తమ కంట పడకపోతుందా అని జల్లెడ పడుతున్నారు. వారికి వీరికి దొరికిందన్న మాట చెవిన పడగానే తిరునాళ్లకు వెళ్లినట్లు తరలి వెళ్తున్నారు మిగిలిన జనం. అదేమీ కృష్ణా నది తీర ప్రాంతమేమీ కాదు.. కోహినూర్ వజ్రం దొరికిన చోటు అంతకంటే కాదు. అయినా ఆ కొండను స్థానికులతో పాటు ఇతర ప్రాంత వాసులు జల్లెడ పడుతున్నారు. అది పల్నాడు జిల్లా నకరికల్లు మండలం శ్రీరాంపురం కొండ ప్రాంతం. పొద్దున్నే క్యారేజ్ లో అన్నం తీసుకుని మరీ మహిళలు ఆ కొండ ఎక్కుతున్నారు. ఉదయాన్నే ప్రారంభమయ్యే వేట సూర్యుడు అస్తమించే వరకూ కొనసాగుతోంది. ఇక్కడ కొండల్లో వజ్రాలు దొరుకుతున్నాయన్న వార్తలు సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి. ఈ ముచ్చట ఇక్కడ.. అక్కడ.. అంతటికి పాకడంతో.. స్థానికులతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన ఆటోలు, బైక్‌ల్లో వచ్చి కొండపై వెదుకులాట ప్రారంభిస్తున్నారు. నకరికల్లు మండలంలోని గ్రామాల వాసులే కాకుండా పిడుగురాళ్ల, నర్సరావుపేట, సత్తెనపల్లి ప్రాంతాల నుండి కూడా వజ్రాల వేట కోసం వస్తున్నారు. కొంతమందికి వజ్రాలు దొరికాయన్న పుకార్లు షికారు చేస్తుండటంతో ఈ కొండకు వస్తున్న వారి సంఖ్య పెరిగిపోయింది. చేతిలో మట్టి తవ్వేందుకు చిన్న ఇనుప రాడ్డును పట్టుకుని గంటల కొద్దీ రాళ్లను ఏరుకుంటున్నారు. వాటిని తమ దగ్గర ఉన్న డబ్బాల్లో వేసుకుని తర్వాత వాటిని చెక్ చేయిస్తామని చెబుతున్నారు. పురుషుల కంటే మహిళలు అధిక సంఖ్యలో వస్తున్నారు. గత సీజన్ లో మాత్రం నకరికల్లు మండలం శ్రీరాంపురం వద్ద నున్న కొండపైకి వజ్రాల వేట కోసం వచ్చారు. దానికి కొనసాగింపుగా ఈ ఏడాది కూడా ఈ కొండ మీద పెద్ద సంఖ్యలో వజ్రాల వేట కొనసాగిస్తున్నారు. కొంతమేర రంగురాళ్లు దొరుకుతున్నాయన్న వాదన ఇక్కడికి వచ్చే వారి సంఖ్య పెరిగిపోతుంది. తొలకరి జల్లులతో ప్రారంభమయ్యే ఈ వేట మరో పది, పదిహేను రోజుల పాటు కొనసాగనుంది.

## సామాజిక ఫించన్లు పంపిణీ

విజయవాడ, జూలై 1,అసెంబ్లీ ఎన్నికల్లో హామీ ఇచ్చినట్టుగానే ఆంధ్రప్రదేశ్‌లో పెంచిన సామాజిక పింఛన్లు పంపిణీ ప్రారంభమైంది. ఉదయం ఆరు గంటలకే లబ్ధిదారుల ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లు అందజేశారు. వారితో మాట్లాడి వారి కుటుంబ స్థితిగతులు తెలుసుకున్నారు. ఆ డబ్బులను వారు ఎలా ఉపయోగిస్తున్నారో అడిగారు. వారితో సుమారు అరగంట పాటు మాట్లాడారు. అనంతరం పింఛన్ డబ్బులను నేరుగా అందజేసి సచివాలయ సిబ్బందితో అధికారిక కార్యక్రమాలు పూర్తి చేశారు. ఉండవల్లి నివాసం నుంచి ఉదయం 5.45కి బయల్దేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు పెనుమాక గ్రామానికి చేరుకున్నారు. అక్కడ ఇద్దరు లబ్ధిదారులకు 6.20 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేశారు. ఎస్టీ కాలనీలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా అందివ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది. లబ్ధిదారులతో మాట్లాడిన చంద్రబాబు... పిల్లలను బాగా చదివించాలని అప్పుడే కుటుంబాలు బాగుపడతాయని సూచించారు.

# టీటీడీ చైర్మన్ పదవి ఎవరికి.?

తిరుమల, జూలై 1, చంద్రబాబు దూకుడు మీద ఉన్నారు. పాలనాపరమైన నిర్ణయాలను శరవేగంగా తీసుకుంటున్నారు. నూతన నియామకాలను చేపడుతున్నారు. ఈ తరుణంలో టీటీడీ చైర్మన్ పదవిని భర్తీ చేయాలని భావిస్తున్నారు. రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. తొలుత మెగా బ్రదర్ నాగబాబు పేరు బలంగా వినిపించింది. కానీ ఆయన పెద్దగా ఆసక్తి చూపలేదని టాక్ నడిచింది. అయితే చంద్రబాబు ఫైనలైజ్ చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. చివరికి రేసులో టీవీ5 అధినేత బిఆర్ నాయుడు, టిడిపి సీనియర్ నేత అశోక్ గజపతి రాజు ఉన్నట్లు సమాచారం. ఈ ఇద్దరిలో ఒకరికి చైర్మన్ పదవి ఖాయం చేస్తారని తెలుస్తోంది. ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో టీటీడీ చైర్మన్ పదవికి భూమన కరుణాకర్ రెడ్డి రాజీనామా చేశారు. దీంతో అధ్యక్ష పదవి భర్తీ చేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది.తెలుగుదేశం పార్టీకి బలమైన మీడియా సపోర్ట్ గా టీవీ5 ఛానల్ నిలిచింది. అధినేత బిఆర్ నాయుడు కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఇప్పటివరకు ఆ సామాజిక వర్గానికి టీటీడీ చైర్మన్ పదవి దక్కలేదు. అందుకే ఆ సామాజిక వర్గానికి కేటాయించాలని చంద్రబాబుపై ఒత్తిడి పెరుగుతోంది. అయితే నిన్నటి వరకు రెడ్డి సామాజిక వర్గానికి అధ్యక్ష పదవి ఇచ్చారని వైసీపీ పై ఒక రకమైన ప్రచారం నడిచింది. బి ఆర్ నాయుడుకు టీటీడీ చైర్మన్ పదవి అప్పగిస్తే కమ్మ సామాజిక వర్గానికి పదవులంటూ వైసీపీ ప్రచారం ప్రారంభించే అవకాశం ఉంది. అందుకే బిసి నినాదం తెరపైకి వస్తోంది. కానీ ఇటీవలే టీడీపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి చెందిన పల్లా శ్రీనివాస్ కు అప్పగించారు. అందుకే టీటీడీ అధ్యక్ష పదవిని కమ్మ సామాజిక వర్గానికి కేటాయిస్తారని సమాచారం.మరోవైపు అశోక్ గజపతిరాజు పేరు కూడా వినిపిస్తోంది.క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు టీటీడీ అధ్యక్ష పదవి ఇవ్వడం సముచితమని, హుందాతనమని, గౌరవించినట్లు అవుతుందని పార్టీ వర్గాల్లో ఒక రకమైన అభిప్రాయం ఉంది. ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. ఆయన కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పటివరకు టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతిసారి అశోక్ రాష్ట్ర క్యాబినెట్లో చోటు దక్కడం ఆనవాయితీగా వస్తోంది. 2014లో మాత్రం ఆయన ఎంపీగా పోటీ చేయడంతో ఎన్డీఏ ప్రభుత్వంలో పౌరవిమానయాన శాఖ దక్కింది. ఆయనకు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలోనే ఆయన కుమార్తెకు క్యాబినెట్లోకి తీసుకోలేదని ప్రచారం జరుగుతోంది. పైగా గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ సర్కార్ హయాంలో అశోక్ గజపతిరాజు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో కీలక దేవస్థానాలకు ధర్మకర్తగా ఉండడంతో.. ఆయనకు టిటిడి అధ్యక్ష పదవి ఇస్తే సముచితమని పార్టీ వర్గాల్లో ఒక రకమైన అభిప్రాయం ఉంది. మరి చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

తెరపైకి అశోకగజపతి రాజు

ఏపీలో టీటీడీ చైర్మన్ పదవి మరోసారి తెరపైకి వచ్చింది. సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు, ఓ సీనియర్ నేతకు ఆ పదవి ఆఫర్ చేసినట్లు సమాచారం. తెలుగుదేశంలో కూడా బలమైన చర్చ నడుస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మెగా బ్రదర్ నాగబాబు పేరు బలంగా వినిపించింది. ఆయనను టీటీడీ అధ్యక్షుడిగా నియమిస్తారని ప్రచారం జరిగింది. అయితే ఆయన పదవిపై ఆసక్తి చూపలేదని టాక్ నడిచింది. ఈసారి టిడిపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజుకు టీటీడీ అధ్యక్ష పదవి ఇస్తారని ఒక ప్రచారం అయితే ఊపందుకుంది. కానీ ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు, శాసనసభ్యుల ప్రమాణ స్వీకారం సైతం ముగిసింది. స్పీకర్ ఎంపిక పూర్తి చేసి ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు. మరోవైపు కొత్త ప్రభుత్వం నూతన నియామకాలతో పాటు పాలనపై దృష్టి పెట్టింది. అటు నామినేటెడ్ పోస్టుల విషయంలో సైతం చంద్రబాబు స్పష్టమైన ప్రకటన చేశారు. కష్టపడిన వారికి పదవులు ఇస్తామని.. ఇప్పటికే కసరత్తు చేస్తున్నట్లు కూడా ప్రకటించారు.ఈ నేపథ్యంలోనే టీటీడీ అధ్యక్ష పదవివిషయంలో ఒక క్లారిటీ వచ్చిందని.. సీనియర్ నేత అశోక్ గజపతి రాజుకు ఆ పదవి ఖాయమైందని సోషల్ మీడియాలో ఉధృతంగా ప్రచారం జరుగుతోంది.అశోక్ గజపతిరాజు టిడిపిలో సీనియర్.పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సైతం పక్క చూపులు చూడలేదు. ఇప్పటివరకు ఆయన ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతిసారి రాష్ట్ర క్యాబినెట్లో ఆయనకు చోటు దక్కింది. ఒకసారి ఎంపీ అయిన ఆయన కేంద్ర మంత్రిగా కూడా వ్యవహరించారు. 2014 యండి ఏ ప్రభుత్వంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి ప్రత్యక్ష రాజకీయాలనుంచి తప్పుకొని తన కుమార్తె అదితి గజపతిరాజుకు ఛాన్స్ ఇచ్చారు.


ఎన్నికల్లో ఆమె భారీ మెజారిటీతో గెలుపొందింది.2024 ఎన్నికల తర్వాత అశోక్ గజపతిరాజు గవర్నర్ గా నియమిస్తారని ప్రచారం జరిగింది. ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉండడంతో.. తెలుగుదేశం పార్టీకి బిజెపి రెండు గవర్నర్ పోస్టులు ఆఫర్ చేసిందని జోరుగా ప్రచారం సాగింది. కానీ అటు తర్వాత ఎలాంటి క్లారిటీ లేదు. ఇప్పుడు టీటీడీ చైర్మన్ గా అశోక్ గజపతిరాజు పేరు బలంగా వినిపిస్తోంది. కానీ ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రకటన లేదు. విజయనగరం సంస్థానానికి వారసుడిగా, సింహాచలంతో పాటు రామతీర్థ ఆలయ ట్రస్టీగా అశోక్ గజపతిరాజు ఉన్నారు. మాన్సాస్ ట్రస్ట్ చైర్మన్ గా కూడా కొనసాగుతున్నారు. రాజకీయాల్లో హుందాగా ఉంటారని ఆయనకు మంచి పేరు ఉంది. గత ఐదేళ్ల కాలంగా అశోక్ గజపతి రాజును వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేసుకుంది. అందుకే ఈసారి టీటీడీ చైర్మన్ గా అవకాశం ఇచ్చి.. ఆయన గౌరవాన్ని పెంచాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. మరి అందులో ఎంతవరకు వాస్తవం ఉందో చూడాలి.

# ఇక శాశ్వత నిర్మాణాల అడుగులు

విజయవాడ, జూలై 1,అమరావతి నిషయంలో ప్రభుత్వం చురుకుగా ముందుకు కదులుతోంది. అమరావతిలో చేపట్టనున్న ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలను నోటిఫై చేస్తూ సీఆర్డీఏ గెజిట్ జారీ చేసింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం ? అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు నిర్మించనున్నారు. ప్రభుత్వ కాంప్లెక్స్ ప్రాంతమైన 1575 ఎకరాల ప్రాంతాన్ని సిఆర్డిఏ నోటిఫై చేసింది. మాస్టర్ ప్లాన్లో భాగంగా జోనింగ్ నిబంధనల ప్రకారం నోటిఫై చేశారు. రాయపూడి, నేలపాడు, లింగాయపాలెం, శాఖమూరు, కొండమరాజుపాలెం సరిహద్దుల్లో ప్రభుత్వ భవనాల కాంప్లెక్సుల్ని నిర్మిస్తారు. ఇప్పటికి సచివాలయం, హైకోర్టు వంటి వాటిని నిర్మించారు. కానీ అవి ట్రాన్సిట్ భవనాలే. మాస్టర్ ప్లాన్ లో భాగంగా నిర్మించాల్సిన అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు , రాజ్ భవన్ వంటిని నిర్మాణం చేయాల్సి ఉంది. వాటికి పునాదులు కూడా వేశారు. కానీ ఐదేళ్ల క్రితం ప్రభుత్వం మారడంతో ఆగిపోయాయి. అమరావతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, అంతర్జాతీయ సంస్థల కార్యాలయాలు మొత్తం 1,60,41,863 చదరపు అడుగుల్లో ఉంటాయని సీఆర్డీఏ గతంలో ప్రకటించింది. శాఖాధిపతుల కార్యాలయాలు, రాజ్‌భవన్, ముఖ్యమంత్రి నివాసం, మంత్రుల నివాసం, హైకోర్టు, శాసనసభ, శాసన మండలి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నివాసం, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస క్వార్టర్లు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస క్వార్టర్ల నిర్మాణాలకు ఎన్ని చదరపు అడుగులు అవసరమో మాస్టర్ ప్లాన్ లో ప్రకటించారు. సచివాలయాలు, అసెంబ్లీ, హైకోర్టు భవనాలకు ఐకానిక్ డిజైన్ రూపొందించారు. నిజానికి సచివాలయ భవనాల నిర్మాణం కోసం 2018లోనే పునాదులు వేశారు. రాయపూడి–కొండమరాజుపాలెం వద్ద సచివాలయ భవనాల నిర్మాణానికి సంబంధించిన రాఫ్ట్ ఫౌండేషన్‌ను శరవేగంగా పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయ సముదాయాన్ని ఐదు టవర్లుగా నిర్మిస్తున్నారు. అందులో నాలుగు టవర్లు వివిధ శాఖాధిపతులకు కేటాయిస్తారు. సీఎం కార్యాలయం ఉండే ప్రధాన నిర్మాణాన్ని 225 మీటర్ల ఎత్తులో 50 అంతస్తుల్లో నిర్మిస్తున్నారు. మొత్తం 69.8లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ టవర్ల నిర్మాణం ఉంటుంది. 225 మీటర్ల ఎత్తుతో ప్రపంచంలోనే అతి ఎత్తయిన సచివాలయంగా ఖ్యాతి దక్కించుకోనుంది. 40 అడుగుల ఎత్తు..6.9 మిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణం..రెండు దశల లిఫ్ట్ విధానం ఇక్కడి ప్రత్యేకత. ఇక, 16 వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహించేందుకు వీలుగా ఈ నిర్మాణాలు చేపడుతున్నారు. రూఫ్ టాప్ హెలిపాడ్ కూడా ఉంటుంది. అయిదు టవర్ల కాంట్రాక్టును ఎన్‌సిసి, షాపూర్జీ పల్లోంజీ, ఎల్ అండ్ టీ సంస్థలు దక్కించుకున్నాయి. అయితే రాఫ్ట్ ఫౌండేషన్ పనులు పూర్తి కాగానే ప్రభుత్వం మారింది. దాంతో పనులు ఆగిపోయాయి. ఇటీవల కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు అమరావతిలో చంద్రబాబును కలిసి చర్చించారు. కొత్తగా కాంట్రాక్టులు తీసుకుని పనులు ప్రారంభించే అవకాశం ఉంది. అందుకే తాజాగా స్థలాలను నోటిఫై చేసినట్లుగా తెలుస్తోంది.

# అమరావతి నిర్మాణానికి మాస్టర్ ప్లాన్

విజయవాడ, జూలై 1 చంద్రబాబు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. తమ మొదటి ప్రాధాన్యం అమరావతి, పోలవరం అని చెప్పకనే చెప్పారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పోలవరాన్ని సందర్శించారు. ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్టునిర్మాణం పై రివ్యూ చేయనున్నారు. కేంద్రం నుంచి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు తేవడానికి గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. మరోవైపు అమరావతినిర్మాణం శరవేగంగా జరపాలని స్ట్రాంగ్ గా డిసైడ్ అయ్యారు. నిధుల కొరత లేకుండా చూసుకొని వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు.అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు ప్రజలకు చాలా రకాలుగా హామీలు ఇచ్చారు.ఉచిత పథకాలను ప్రకటించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా కీలక హామీలకు నిధులు భారీగా అవసరం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధికి సైతం ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ తరుణంలో కీలక ప్రాజెక్టులుగా ఉన్న అమరావతి, పోలవరం నిర్మాణం పూర్తి చేయాలి. వీటన్నింటికీ గుంప గుత్తిగా నిధులు కావాలి. కానీ కేంద్రం నుంచి కొన్ని పథకాల కి నిధులు వచ్చే అవసరం ఉంది. ముఖ్యంగా అమరావతి రాజధాని కోసం నిధులు ఆశించిన స్థాయిలో కేంద్రం నుంచి వచ్చే ఛాన్స్ లేదు. దీంతో సొంతంగా నిధుల సమీకరణ కోసం కొత్త ఆలోచనతో ముందుకు వెళ్తున్నారు చంద్రబాబు. ప్రైవేట్ సంస్థలు, వ్యక్తుల నుంచి నిధులు సహకరించాలని భావిస్తున్నట్లు సమాచారం.వాస్తవానికి టిడిపి ప్రభుత్వ హయాంలో అమరావతిలో నిర్మాణాల కోసం చేయని ప్రయత్నం అంటూ లేదు. చివరకు బ్యాంకుల నుంచి కూడా భారీగా రుణాలు తీసుకున్నారు. ఇప్పుడు కూడా బ్యాంకుల నుంచి తీసుకుంటామంటే కుదిరే పని కాదు. అందుకే ఇప్పుడు ప్రత్యామ్నాయంగా ప్రైవేటు పెట్టుబడుల అంశం ముందుకు వచ్చింది. నిధుల సమీకరణలో ఎన్నారైలకు పెద్దపీట వేయనున్నట్లు సమాచారం. వారి సహకారం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సింగపూర్, అమెరికాతో పాటు ఇతర దేశాలకు చెందిన సంస్థలతో కూడా చర్చలు జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటితో పాటు రాజధాని ప్రాంతంలో తమ కార్యాలయాలను ప్రారంభించాలని పలు సాఫ్ట్ వేర్ కంపెనీలను కోరాలని నిర్ణయించింది. ఈ రెండింటి కోసం మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గతంలో అమరావతిలో ఏపిఎన్ఆర్టి భవనానికి రాయపూడి వద్ద స్థలం కేటాయించారు. దాని ద్వారా కూడా ఇప్పుడు నిధులు సేకరణ పై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.రాజధాని ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై మరో పది రోజుల్లో సి ఆర్ డి ఏ అధికారులు నివేదిక ఇవ్వనున్నారు. అనంతరం నిధుల కోసం వేట ప్రారంభం కానుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అమరావతి రాజధాని ప్రాజెక్టుకు కనీసం 43 వేల కోట్లు అవసరం. వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చేనాటికి 15 రోజుల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచారు. అందులో 9000 కోట్ల రూపాయల విలువైన పనులు ప్రారంభమయ్యాయి కూడా. కొన్ని పూర్తయ్యాయి? మరికొన్ని మధ్యలో నిలిచిపోయాయి. ఇప్పుడు అమరావతిలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నా.. కొత్త పనులు ప్రారంభించాలన్నా.. కనీసం పదివేల కోట్ల అవసరం ఉంటుందని భావిస్తున్నారు. అందుకే వీలైనంత త్వరగా నిధుల సమీకరణ చేయాలని చూస్తున్నారు. మరి అది ఎంతవరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.



# జగన్ నెత్తిన పాలు పోసిన నితీష్

విజయవాడ, జూలై 1, వైఎస్ జగన్ ఓటమి బాధ నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారు. ఆయన బెంగళూరులోని తన ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నారు. అయితే ఓటమిని పక్కన పెట్టి పార్టీని గాడిలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. మామూలుగా అయితే కార్యకర్తలను పరామర్శించడం పేరుతో ఆయన యాత్ర కూడాచేపట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తనకు పదకొండు స్థానాలు మాత్రమే వచ్చినా నలభై శాతం ఓట్లు రావడంతో ప్రజలు ఎక్కువ శాతం మంది తన వైపు చూశారని చెప్పుకోవడానికి వీలు కలిగింది. మూడు పార్టీలు కలిస్తే 56 శాతం ఓట్లు వస్తే, ఒంటరిగా పోటీ చేసి నలభై శాతం ఓట్లు తెచ్చుకోవడం ఆషామాషీ కాదని ఇప్పటికే వైసీపీ నేతలు ప్రచారాన్ని సోషల్ మీడియాలో ప్రారంభించారు. అయితే తాజాగా జరుగుతున్న ఘటనలు జగన్ కు అందివచ్చేటట్లే కనిపిస్తున్నాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పెట్టిన ఫిట్టింగ్ ఇప్పుడు జగన్ కు లాభం చేకూర్చేలా మారింది. బీహార్ అసెంబ్లీలో ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని నితీష్ కుమార్ తీర్మానం చేశారు. బీహార్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని జేడీయూ తీర్మానం చేసింది. తమ రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదంటే ప్రత్యేక ప్యాకేజీ కేంద్రం ఇచ్చేలా డిమాండ్ చేయాలని జాతీయ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించింది. కాగా, జేడీయూ ప్రస్తుతం కేంద్రంలో ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా ఉంది. దీన్ని ఉపయోగించుకొని రాష్ట్ర ప్రయోజనాల కోసం దీర్ఘకాలికంగా ఉన్న డిమాండ్ సాధనకు కృషి చేయాలని భావిస్తోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ఇటు జేడీయూ, అటు టీడీపీ మద్దతు కీలకం. జగన్ చెప్పింది కూడా అదే. 2019 ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఢిల్లీకి వెళ్లిన జగన్ తాము శాసించే స్థాయిలో బీజేపీకి సీట్లు వచ్చినప్పుడే ప్రత్యేక హోదా సాధ్యమని చెప్పారు. 2019 లో బీజేపీకి సొంత బలం ఉండటంతో అది సాధ్యం కాదని నాడే కుండబద్దలు కొట్టారు. అయితే ఇప్పుడు శాసించే స్థాయిలో ఉన్న చంద్రబాబు ప్రత్యేక హోదా తీసుకు రావడానికి ఎందుకు ప్రయత్నం చేయరని జగన్ జనంలోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోతే మద్దతు ఉపసంహరించాలని, తాము కూడా మద్దతు ఇవ్వమని చెబుతామని, అప్పుడు ప్రత్యేక హోదా వస్తుందని మెలిక పెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందుకే వీలయినంత త్వరలోనే ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారని చెబుతున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇది నిజంగా ఇరకాటంలోకి నెట్టేదే. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. హోదా వస్తే పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అందరూ అంగీకరిస్తారు. చంద్రబాబు కూడా2019 ఎన్నికలకు ముందు ధర్మపోరాటం పేరుతో ఇదే రకమైన డిమాండ్ తో దీక్షలు చేశారు. ఇప్పుడు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జగన్ కు ఒక ఊతమిచ్చినట్లయింది. బీహార్ కోరితే మనమెందుకు అడగమంటూ జగన్ జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇందుకోసం రోడ్ మ్యాప్ ను కూడా రూపొందించుకుంటున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. చంద్రబాబు మాత్రం ప్రస్తుతం రాష్ట్రం ఉన్న ఆర్థికపరిస్థితి, చేసిన వాగ్దానాల అమలుతో వాటిని సుసాధ్యంచేయడానికి నిధులు తెచ్చుకోవడం, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపైనే ఫోకస్ పెట్టారు. మరి ఇవన్నీ వదిలేసి చంద్రబాబు ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తారని భావించలేం. దీంతో జనంలోకి వెళ్లడానికి జగన్ కు మంచి పాయింట్ అయితే దొరికింది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# సీఎం చంద్రబాబు కటౌట్కి పాలాభిషేకం చేసిన మంత్రి నారాయణ

**- ఫించనుదారుల చేత చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేయించిన మంత్రి - వెంకటేశ్వరపురంలో లబ్ధిదారులకి ఫించన్లు పంపిణీ చేసిన నారాయణ, కోటంరెడ్డి**

నెల్లూరు,జులై 1వతేదీ వృద్ధాప్య, వితంతువులకు ఫించను రూ. 7వేలు...దివ్యాంగులకు రూ. 6వేలు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అందచేసిన సందర్భంగా...నెల్లూరు సిటీ నియోజకవర్గం వెంకటేశ్వరపురంలోని జనార్ధన్ రెడ్డి కాలనీలో... మాజీ కార్పొరేటర్ జహీర్ ఆధ్వర్యంలో... సీఎం చిత్ర పటానికి పాలాభిషేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల చేత...సీఎం చంద్రబాబు చిత్ర పటానికి నారాయణ పాలాభిషేకం చేయించారు. అనంతరం నారాయణ, శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, నారాయణ విద్యాసంస్థల జీఎం విజయభాస్కర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్లపాక అనురాధ ,మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి పాలాభిషేకం చేశారు. ముందుగా... వెంకటేశ్వరపురంలో ఇంటింటికెళ్లి...లబ్ధిదారులకి ఫించన్లను నారాయణ, కోటంరెడ్డిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరిస్తాం

**ఏఐటీయుసి నాయకులకు కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ!**

భవన నిర్మాణ వెల్ఫేర్ బోర్డు ఫైలు పైనే తన తొలి సంతకం చేస్తానని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు.ఆంధ్రప్రదేశ్ భవననిర్మాణ కార్మికసంఘం ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ బృందం శనివారం రాష్ట్ర కార్మిక శాఖామాత్యులు వాసంశెట్టి సుభాష్ ను రామచంద్రపురం లో కలసి సమస్యల పరిష్కారం కోరుతూ వినతిపత్రం అందచేసింది.దానికి మంత్రి సుభాష్ సానుకూలంగా స్పందించి తమ ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి కట్టుబడి కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.ఆంధ్రప్రదేశ్ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును క్రియాశీలం చేసి సభ్యుల పెండింగు క్లెయిములను పరిష్కరించి నిధులను మంజూరు చేయాలని , యాభై సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని మంత్రికి అందచేసిన వినతిపత్రంలో కోరారు.మంత్రి సుభాష్ స్పందిస్తూ తన మొదటి సంతకం సంక్షేమబోర్డు ఫైలు పైనే పెడతానని హామీ ఇచ్చారు.యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రమణ మాట్లాడుతూఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం 2019 తర్వాత గత ప్రభుత్వం నిధులను నిలిపివేసి , జిఓ నెంబర్ 17 ను తెచ్చి కార్మికులకు అన్యాయం చేసిందని వివరించారు.సభ్యత్వం చెల్లించి అర్హత పొందిన కార్మికులకు గతంలో వెల్ఫేర్ బోర్డు ద్వారా పలు ఆర్థిక సహాయాలు అందేవని, జగన్ ప్రభుత్వం వాటిని నిలిపి వేసిందని వారు మంత్రికి వివరించారు .ప్రైవేటు భవన నిర్మాతల నుండి, ప్రభుత్వ నిర్మాణాలు చేసిన కాంట్రాక్టర్ల నుండి సెస్సు వసూలు చేసి వెల్ఫేర్ బోర్డుకు జమ చేస్తారని, ఆ నిధుల నుండి కార్మికుల క్లెయిములు ఇస్తారని వారు పేర్కొన్నారు.ఆంధ్ర ప్రదేశ్ విభజన జరిగిన నాటికి వెల్ఫేర్ బోర్డులో సుమారు 22 లక్షల మంది కార్మికులు సభ్యత్వం కలిగి వున్నారని. బోర్డులో నిల్వ ఉన్న వేల కోట్ల రూపాయల నిధులను గత రాష్ట్ర ప్రభుత్వం తమ ఇతర పథకాలకు దారి మళ్లించడంతో రాష్ట్రంలో దాదాపు 42 వేల క్లెయిములు పెండింగులో ఉండి పోయాయని , వెల్ఫేర్ బోర్డులో కొత్త సభ్యుల నమోదును ప్రభుత్వం నిలిపి వేయడంతో రాష్ట్రంలో భవన నిర్మాణ రంగంలో పనిచేస్తున్న మరో ముప్పై లక్షలమంది కార్మికులు బోర్డులో చేరలేని పరిస్థితి ఏర్పడిందని మంత్రికి యూనియన్ నాయకులు వివరించారు.కార్మికులకు అన్యాయం చేసిన ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం జరిగిందని, ఇప్పుడు నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరించాలని , పెండింగు క్లెయిములను పరిష్కరించాలని , గత ప్రభుత్వం దారి మళ్లించిన నిధులను తిరిగి బోర్డుకు జమ చేయాలని , ఉచిత ఇసుక పాలసీ తీసుకువచ్చి కార్మికులను ఆదుకోవాలని వారు మంత్రిని కోరారు.మంత్రి సుభాష్ స్పందిస్తూ తమ కూటమి అధికారంలోకి రావడంలో భవన నిర్మాణ కార్మికులు కీలక పాత్ర పోషించారని, వారికి పూర్తిగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు

# పండుగ వాతావరణంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

**పెద్ద ఎత్తున పాల్గొన్న టిడిపి నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ యువనేత రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాలు**

బద్వేలు,ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత కింద రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన పించన్లను స్థానిక నాయకులు,మండల నాయకులతో కలసి టిడిపి సోమవారం పంపిణీ చేశారు బద్వేలు మున్సిపాలిటీ పరిధిలోని 35 వార్డులలో పింఛన్ పంపిణీ జరిగింది.ఈ సందర్భంగా బద్వేలు మున్సిపాలిటీ టిడిపి అధ్యక్షుడు వెంగళరెడ్డి గ్రామీణ అధ్యక్షుడు రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ గత మూడు నెలలక్రితం జరిగిన సార్వత్రిక ఎన్నికలకు ముందు టిడిపి కూటమి పెద్దలు ఇచ్చిన వాగ్దానం మేరకు మాట తప్పకుండా ఏప్రిల్ ,మే,జూన్ నెలలో గత ప్రభుత్వం ఇచ్చిన 3వేల రూపాయలకు అదనంగా ప్రతినెల 1000 పెంచి జూలై నెలలో 7 వేల రూపాయల ప్రకారం ఇస్తామని చెప్పి నిలబెట్టుకున్న ఘనత సిఎం చంద్రబాబు కే దక్కిందన్నారు.ఎన్నికల మెనిపెస్టో లో కనపర్చిన ప్రతి అంశాన్ని అంచెలంచెలుగా అమలు పర్చి ప్రజలు మెచ్చిన ప్రభుత్వంగా చంద్రబాబు ప్రభుత్వం చరిత్రలో నిలిచిపోతుందని ఆయనన్నారు.18 సంవత్సరాల నిండిన ప్రతి ఆడబిడ్డకు ప్రతి నెల 1500 రూపాయలతో పాటు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడానికి ప్రభుత్వం కసరత్తు చేస్తుందన్నారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బిగ్ బాస్ లాయర్ ప్రసాద్ క కె రవి కే రామకృష్ణ మహబూబ్ బాషా పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా పింఛన్ల పండుగ కార్యక్రమం

**ఉదయాన్నే లబ్ధిదారులకు 7,000 అందజేసిన సచివాలయ ఉద్యోగులు,టిడిపి నాయకులు**

**చంద్రబాబు,పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేసిన పింఛన్ దారులు**

తుగ్గలి, తుగ్గలి మండల వ్యాప్తంగా జులై 1 సోమవారం రోజున ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పండుగను తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఎన్నికలలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పింఛన్ లబ్ధిదారులు పాలాభిషేకాన్ని నిర్వహించి హర్షం వ్యక్తం చేశారు. గత మూడు నెలల పింఛన్ పెంపు 3 వేలతో పాటుగా,జులై నెల పించను 4 వేలతో కలిపి మొత్తం 7వేల రూపాయలను ఉదయాన్నే గ్రామ సచివాలయ ఉద్యోగులు,గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్లను అందుకున్న అవ్వ తాతలు, వికలాంగులు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేసి పాలాభిషేకాలను నిర్వహించారు. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లను 1000 పెంచి పెద్దకొడుకుల మమ్మల్ని ఆదరించారని పింఛన్ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. మండల కేంద్రమైన తుగ్గలిలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర,మాజీ వైస్ ఎంపీపీ భాస్కర్, వీఆర్వో రహిమాన్,సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్ పులిశేఖర్ లు లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పెంచిన ఎన్టీఆర్ పింఛన్లను పంపిణీ చేశారు.అదేవిధంగా ఉప్పర్లపల్లె గ్రామం నందు సీఎం డిప్యూటీ సీఎం చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించి సచివాల ఉద్యోగుల తో పాటుగా,గ్రామ టిడిపి నాయకులు అప్పా వేణు,నీలా ప్రసాద్,నీలా మనోహర్, అప్పా వెంకటేష్,అప్పా జగన్, ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు.అదేవిధంగా చెన్నంపల్లి గ్రామం నందు సర్పంచ్ రంగమ్మ, మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, సర్పంచ్ సలహాదారులు వెంకటపతి,మా భాష,షాషావలి,రాజేంద్ర గౌడ్ లు లవ్ యుదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.అదేవిధంగా బొందిమడుగుల గ్రామం నందు పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాం బాబు ఆదేశాల మేరకు సీఎం చంద్రబాబు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకాన్ని నిర్వహించి పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, సర్పంచ్ గౌరవ సలహాదారుడు ప్రతాప్ యాదవ్, మాజీ సర్పంచ్ వెంకట రాముడు, మోహన్ వీరేంద్ర హుస్సేన్ నాగేష్ సుంకన్న మరియు సచివాలయ ఉద్యోగులు ఉషారాణి తదితరుల ఆధ్వర్యంలో గ్రామంలో పింఛన్ లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు.

